# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి: 11 సంచిక: 276 శనివారం 26-04-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com


## కీలక మ్యాచ్‌లో నెగ్గిన హైదరాబాద్

8లో..





## అవును.. మా మద్దతుంది!

- ఉగ్రవాదులకు నిధులిచ్చాం
- అమెరికా కోసం నీచమైన పనులు చేశాం
- పాక్ రక్షణ మంత్రి సంచలన వీడియో

**జర్నలిస్ట్ డైరీ, ఇస్లామాబాద్(ఏప్రిల్ 25):**

పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రోత్సహించడంలో, ఉగ్రవాద గ్రూపులకు నిధులు, మద్దతునివ్వడంలో పాకిస్థాన్ పాత్ర ఉందని అంగీకరించారు. స్కై న్యూస్‌తో ఖ్వాజా మాట్లాడుతున్నట్టుగా ఉన్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. సుమారు 3దశాబ్దాలుగా అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమ దేశాలకోసం ఈ నీచమైన పని చేశామంటూ ఈ వీడియాలో ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు. సోవియట్ యూనియన్ యుద్ధంలో, అమెరికాలో జరిగిన 9/11 దాడుల్లో పాల్పంచుకోకపోతే పాకిస్థాన్ ట్రాక్ రికార్డు మరోలా ఉండేదని ఖ్వాజా ఆసిఫ్ చెప్పారు. పహల్గాం దాడులకు పాకిస్థాన్ కుట్రపన్నిందన్న ఆధారాలు బహిర్గతమవుతున్న విషయం తెలిసిందే. దీంతో భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. భారత్ పూర్తిస్థాయి యుద్ధానికి దిగేలా ఉందని పాక్ రక్షణ మంత్రి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

పాక్ లక్ష్యంగా దౌత్యపరమైన అన్ని సంబంధాలు తెగదెంపులు

మిగతా 2వ పేజీలో..

# పీవోకేను భారత్‌లో కలిపేయండి!



- ఉగ్రదాడిని ఖండిస్తున్నాం
- రాజకీయాలకు అతీతమైన పోరాటం సాగాలి
- ఇందిరాగాంధీని ప్రధాని మోడీ ఆదర్శంగా తీసుకోవాలి
- పాక్‌ను రెండు ముక్కలు చేయాలి
- తీవ్రవాదాన్ని అంతమొందించాలి
- టీపీసీసీ కొవ్వొత్తుల ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

పహల్గామ్ భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్న ఇలాంటి టైంలో ఉగ్రదాడులు అభివృద్ధికి ఆటంకమని, పహల్గాం ఉగ్రదాడికి కారకులైన వారిని ఏ ఒక్కరిని వదలకూడదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్ లో కలపండని

మిగతా 2వ పేజీలో..



## కేంద్రానికి తోడుగా ఉంటాం

- తగిన రీతిలో బుద్ధి చెప్పాలి
- శ్రీనగర్‌లో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత
- క్షతగాత్రుడికి రాహుల్ పరామర్శ

**జర్నలిస్ట్ డైరీ, శ్రీనగర్(ఏప్రిల్ 25):**

పహల్గాంలో ఉగ్రవాదులు సృష్టించిన నర మేధాన్ని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. శ్రీనగర్□లో పర్యటించిన రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదులను తుదముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్షాల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దుర్మార్గమైన చర్య, అలాంటి ఆలోచన వెనుక సమాజంలో చీలిక సృష్టించి భారత్‌లో అంతర్గత కలహాలు రేపాలనే కుట్ర ఉందని రాహుల్

మిగతా 2వ పేజీలో..



## 208 మంది పాకిస్థానీలు

- హైదరాబాద్‌లో గుర్తించిన ఎస్బీ
- రాష్ట్రానికి కీలక ఆదేశాలు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లో ఉన్న పాకిస్థానీలు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ పౌరులను గుర్తించి వెంటనే దేశం నుంచి పంపించాలని కోరింది. ఇప్పటికే పాకిస్థానీలకు జారీ చేసిన వీసాలను రద్దు చేసిన కేంద్రం.. ఏప్రిల్ 29లోగా దేశం విడిచి పోవాలని తెలిపింది. కేంద్రం ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాలు పాకిస్తానీల గుర్తించే పని మొదలు పెట్టారు. ఈ క్రమంలో తెలంగాణలోని ముఖ్యంగా హైదరాబాద్ లో ఉంటున్న పాకిస్థానీల వివరాలను హైదరాబాద్ ఎస్బీ అధికారులు సేకరించారు. హైదరాబాద్ లో మొత్తం 208 మంది పాకిస్థానీలు ఉంటున్నట్లు గుర్తించారు. వీరిలో 156 మందికి లాంగ్ టర్మ్, 13మందికి షార్ట్ టర్మ్, 39 మందికి బిజినెస్ వీసాలు ఉన్నట్లు తేలింది.

## సత్తాచాటిన ఎంఐఎం

- హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం




**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహిచిందే జరిగింది. నగరంలో పట్టున్న మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం గెలిచింది. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ కు 63 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు 25 ఓట్లు వచ్చాయి. దాంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా రియాజ్

మిగతా 2వ పేజీలో..



## వర్గీకరణపై హైకోర్టుకు మాలమహానాడు

2

- రేవంత్ సర్కార్ విఫలమైందని పిటిషన్

## ఇస్రో మాజీ ఛైర్మన్ కన్నుమూత



2

## రాష్ట్రంలో మోస్తారు వర్షాలు



2

# పీవోకేను భారత్‌లో కలిపేయండి!

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజానుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు నివాళులర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి..ఉగ్రవాదం అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయానికి మద్దతిస్తామని తెలిపారు.



"ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతీ చర్యకు మద్దతు పలికేందుకు అందరం సిద్ధంగా ఉన్నాం. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సానుభూతి తెలుపుతోంది. ఆ కుటుంబాలకు అందరం అండగా నిలబడి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నాం. 1967, 1971 లో ఇలాంటి దాడులు జరిగినపుడు ఇందిరాగాంధీ గట్టి జవాబు ఇచ్చారు. ఒక్క దెబ్బతో పాకిస్తాన్ ను పాకిస్తాన్, బంగ్లాదేశ్ అని రెండు ముక్కలు చేశారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్ పేయ్ దుర్గామాతతో పోల్చారు. ప్రధాని మోడీ గారు మీరు దుర్గామాత భక్తులుగా ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోండి. ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వాలి. కోట్లాదిభారతీయులంతా మీకు మద్దతుగా ఉంటారు... ఒక్క దెబ్బతో పాకిస్థాన్ ను రెండు ముక్కలు చేయండి" అన్నారు.

ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర పహల్గాం మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్ లో పాల్గొనేందుకు వచ్చిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వర్గీకరణపై హైకోర్టుకు మాలమహానాడు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

ఎస్సీ వర్గీకరణపై మాలమహానాడు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ ఆధారంగా జరిగిందని పిటిషన్ లో పేర్కొంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ చేశారని, అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులకు ఆధారంగా డేటాను సేకరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొంది. కేసు విచారణకు స్వీకరించే సమయంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ రేణుకా యార ధర్మాసనం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరగలేదా.? అని ప్రశ్నించింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు డీవీ సీతారాం మూర్తి తన వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వెనుకబాటుతనాన్ని నిర్ణయించడానికి డేటా చాలా కీలకమని పేర్కొన్నారు. పిటిషన్ పై విచారణ జరిపేందుకు ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది.



## కేంద్రానికి తోడుగా ఉంటాం

**మొదటి పేజీ తరువాయి**

అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని, ఉగ్రవాదులు చేస్తున్న ఈ ఆలోచనకు భారతీయులంతా తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పహల్గాం ఉగ్రదాడిలో గాయపడిన వారిలో ఒకరిని స్వయంగా కలిసి పరామర్శించానని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిని, లెఫ్టినెంట్ గవర్నర్‌ను కూడా కలిశానని రాహుల్ చెప్పారు.

పహల్గాంలో కేంద్ర హోం శాఖ భద్రతా వైఫల్యం, నిఘా లోపంతోనే ఉగ్రదాడి జరిగిందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఇప్పటికే ఆరోపించిన సంగతి తెలిసిందే. ఎల్లప్పుడూ మూడంచెల భద్రత ఉండే ప్రదేశంలో పర్యాటకులపై దాడి జరగడం దారుణమని పేర్కొంది. ఈ దాడి ముమ్మాటికీ పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థల పనేనని వెల్లడించింది. టెర్రరిస్టులు మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను లక్ష్యంగా చేసుకొని కాల్పులకు పాల్పడడాన్ని ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.



## అవును.. మా మద్దతుంది!

**మొదటి పేజీ తరువాయి**

చేసుకుంది. పాక్ జాతీయులు ఇండియా విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది.అట్టారి చెక్ పోస్టు మూసివేసింది. 1960లో కుదుర్చుకున్న సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. పహల్గాం దాడుల తర్వాత ప్రధాని మోది ఉగ్రవాదాన్ని, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిని తరిమితరమి కొడతామని బహిరంగ ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఉగ్రవాదిని , వారికి మద్దతు ఇచ్చేవారిని ట్రాక్ చేసి, శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. భారతదేశ సరిహద్దులు దాటే దాక తరిమి కొడతామని అన్నారు.

## సత్తాచాటిన ఎంఐఎం

**మొదటి పేజీ తరువాయి**

ఉల్ హాసన్ విజయం సాధించారు.

పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హర్షం వ్యక్తం చేశారు. అభ్యర్థి రియాజ్ ఉల్ హసన్ ను అభినందించారు. ఈ ఎన్నికలకు అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ దూరంగా ఉన్నాయని తెలిసిందే.22 ఏళ్ల తర్వాత హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహించార. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించాయి. మరోవైపు అనూహ్యంగా బీజేపీ అభ్యర్థిని బరిలో దింపడంతో ఎన్నిక అనివార్యమైంది. ఎంఐఎం నుంచి రియాజ్ ఉల్ హాసన్ బరిలో నిలవగా, బీజేపీ గౌతం రావును బరిలోకి దింపింది. ఏప్రిల్ 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నిక జరిగింది. మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్



అఫీషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులలో 14 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, 9 మంది ఎంపీలు ఉన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులతో కాంగ్రెస్‌కు 7, బీజేపీకి 6.. ఎంఐఎంకు 9, బీఆర్ఎస్ కు 9 ఓట్లు ఉన్నాయి. 49 మంది ఓటర్లతో ఎంఐఎంకు ఎక్కువ సంఖ్యా బలం ఉంది. వీరికి అదనంగా మరో 14 పోలవడంతో రియాజ్ ఉల్ హసన్ ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేశారు. బీజేపీ అభ్యర్థికి కేవలం 25 ఓట్లు వచ్చాయి.

# రాష్ట్రంలో మోస్తారు వర్షాలు

- **వాతావరణశాఖ ప్రకటన**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

రాష్ట్ర ప్రజలకు వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పింది. మండే సూర్యుడు కాస్త శాంతించనున్నాడని పేర్కొంది. ఎండల నుంచి తెలంగాణ ప్రజలకు కాస్తంత ఉపశమనం లభించనుందని తెలిపింది. నేడు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ కారణంగా.. తెలంగాణలో రెండు రోజులు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని పేర్కొంది. రాత్రి వేళలో ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. గురువారం అత్యధికంగా 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నిజామాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. రెడ్ అలర్ట్ ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటికి రావాలని వాతావరణ శాఖ సూచించింది. హైదరాబాద్ సిటీలోనూ ఎండ పెరుగుతున్నది. బోయిన్‌పల్లిలో 42.1, బేగంబజార్‌లో 42 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. హైదరాబాద్,



మంచిర్యాల జిల్లాల్లో 26 డిగ్రీల కన్నా ఎక్కువ టెంపరేచర్లు నమోదయ్యాయి. జోగులాంబ గద్వాల, వనపర్తిలో 25 డిగ్రీల మేర రికార్డయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ 21 డిగ్రీలకన్నా ఎక్కువగానే రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, యాదాద్రి జిల్లాలకు ఎల్లో అలర్ట్□ను జారీ చేయగా.. మిగతా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్□ను ఇష్యూ చేసింది. ఆ తర్వాత రెండు రోజులకుగానూ ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. దక్షిణ తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ వార్నింగ్ ఇచ్చింది. అయితే, శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు పడుతాయని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శని, ఆదివారాలు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలుంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.



## ఉజ్వల భారత్ లక్ష్యం

- **ఘనంగా ప్రారంభమైన భారత్ సమ్మిట్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస లక్ష్యంగా శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న భారత్ సమ్మిట్ 2025 ప్రారంభమైంది. హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్‌కు 100 కు పైగా దేశాల నుంచి 450 కి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా బోనాలు, డబ్బులతో కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ తెలిసేలా ప్రత్యేక స్టాల్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమ్మిట్ లో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొననున్నారు.

## పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలి: టీమ్ శక్తి

**జర్నలిస్ట్ డైరీ, ఆర్కే పురం(ఏప్రిల్ 25):**


పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి నివాళులు అర్పిస్తూ టీమ్ శక్తి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇండియన్ ఆర్మీకి యావత్ దేశం తోడుగా ఉందని, తీవ్రవాదుల భరతం పట్టాలని టీమ్ శక్తి సభ్యులు పేర్కొన్నారు.



# ఇస్రో మాజీ ఛైర్మన్ కన్నుమూత

**జర్నలిస్ట్ డైరీ, బెంగళూరు(ఏప్రిల్ 25):**

ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు.990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 20032009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు.ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం.



# కల్తీ మద్యం

- **ఖరీదైన బాటిళ్లలో చీప్ లిక్కర్ మిక్స్**
- **ఎక్సైజ్ అధికారులకు చిక్కిన కల్తీరాయుళ్లు**
- **శివచరణ్ రెడ్డికి చెందిన బార్‌గా బీఆర్ఎస్ ఆరోపణలు**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

బార్‌లో కల్తీ మద్యం ఘటన వెలుగులోకి వచ్చింది. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ట్రూప్స్ బార్‌లో ఈ కల్తీ మద్యం బాగోతం బయటపడింది. ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడుల్లో ఈ వ్యవహారాన్ని పసిగట్టారు. బార్‌లో పని చేస్తున్న వి. సత్యనారాయణ రెడ్డి, పునీత్ పట్నాయక్ తదితరులను పోలీసులు




అరెస్ట్ చేశారు. రూ. 2, 690లు విలువైన జెమిసన్ లిక్కర్ బాటిల్‌లో రూ.1000 ఖరీదైన ఓక్ స్మిత్ లిక్కర్‌ను మిక్స్ చేస్తున్న సమయంలో ఈ కల్తీ గాళ్లు ఎక్సైజ్ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. చీప్ లిక్కర్‌తో నింపిన 75 బాటిళ్లను, 55 ఖాళీ బాటిల్స్‌ను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. బయట వైన్స్ నుంచి ఖాళీ మద్యం బాటిళ్లను కొనేసి ఈ దందా చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి చెందిన బార్‌గా దీనిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ మన్నె క్రిశాంక్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన ఎక్స్ ఖాతా ద్వారా విమర్శలు గుప్పించారు.

# పహల్గాం దాడి వెనుక 'లష్కర్ ఎ తోయిబా' చీఫ్

**జర్నలిస్ట్ డైరీ, న్యూఢిల్లీ (ఏప్రిల్ 25):**

మూడు రోజుల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోగల బైసరన్ లోయలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన దాడి యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏకంగా 26 మందిని పొట్టనపెట్టుకున్న ఆ దాడిని ప్రత్యక్షంగా చూసిన బాధితులు ఇంకా షాక్ నుంచి తేరుకోలేకపోతున్నారు. అయితే ఈ క్రూరమైన దాడి వెనుక 'లష్కర్ ఎ తోయిబా' చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తెలుస్తోంది. హాఫీజ్ సయీద్‌తోపాటు అతడి ముఖ్య అనుచరుడు సైపుల్లా ఉగ్రవాదులను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.లష్కర్ ఎ తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం మంగళవారం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు



స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.ముంబైలో 26/11 దాడికి కారకుడైన హాఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు.అయితే, గత డిసెంబర్‌లో ఈ టెరరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఎ తోయిబా ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని సమీప అడవుల్లోకి పారిపోయారు. కాగా భారీ దాడి చేసిన తర్వాత ఈ ఉగ్రమూకలు అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకు అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలుపుతున్నాయి. వీరికి పాక్ మిలిటరీతోపాటు ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి.

**దాడి జరిగిందిలా..**

బైసరన్ లోయలో మూడు ప్రదేశాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా 19 మందిని ఉగ్రవాదులు బలితీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

- **పోటీ ఎక్కడి నుండి అంటే?**

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**

ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయాల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీ




ఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. ''వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి'' అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. ''కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి'' అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎడగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు'' అని తెలిపారు.



## బైక్ పై నలుగురి ప్రమాదకరమైన ప్రయాణం


**జర్నలిస్ట్ డైరీ, ఎల్బీనగర్ (ఏప్రిల్ 25):**

ఒకే వాహనంపై నలుగురు విద్యార్థులు ప్రయాణించడం అందరినీ ఆశ్చరానికి గురి చేసింది. ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రము 6 గంటల సమయంలో వాహన తనిఖీల్లో భాగంగా ఎల్బీనగర్ ఫ్లైఓవర్ సమీపంలో వాసవి కాలేజీకి చెందిన బీటెక్ మూడవ సంవత్సరం చదివే విద్యార్థి తరుణ్ అతని ముగ్గురు మిత్రులు హీరో హోండా ప్యాషన్ వాహనంపై, కనీసం హెల్మెట్ కూడా ధరించకుండా ఎల్బీనగర్ నుండి చింతలకుంట వైపు ప్రమాదకరంగా ప్రయాణం చేస్తూ వస్తున్నారు. వారిని ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. సిఐ ఆ వాహన వివరాలు పరిశీలించగా, సదరు బైకుపై 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 21 చలాన్లకు సంబందించిన రూ.9860 జరిమానాలు పెండింగ్లో ఉన్నట్లు గుర్తించి, వెంటనే హీరో హోండా వాహనాన్ని స్వాధీనంలోకి తీసుకొని, వారి తల్లిదండ్రులను ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కి కౌన్సిలింగ్ నిమిత్తం హాజరు కావలసిందిగా సూచించారు. వాహన తనిఖీల్లో సిఐ వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గూగుల్ లో ట్రెండింగ్ టాపిక్ గా పహలామ్..

**జర్నలిస్ట్ డైరీ , జాతీయం (ఏప్రిల్ 25)**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిపై భారతదేశంలో మాత్రమే కాదు, పాకిస్తాన్‌లో కూడా వాతావరణం వేడెక్కింది. మంగళవారం అంటే ఏప్రిల్ 22న జరిగిన ఈ దాడిపై ఒకవైపు భారతదేశంలో కోపం, ఆవేదన వ్యక్తం చేస్తుంది. మరోవైపు పాకిస్తాన్ ఇంటర్నెట్ వినియోగదారులు కూడా ఈ ఘటన గురించి ఆరా తీస్తున్నారు జరుగుతున్న చర్చల్లో పాల్గొంటున్నారు. భారత్ చేపట్ట చర్యల గురించి తెలుసుకుంటున్నారు. ఈ దాడి తరువాత పాకిస్తాన్‌లోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X (గతంలో ట్విట్టర్) గూగుల్‌లో దీనికి రిలేటెడ్‌గా ఉండే కీవర్డ్స్ వేగంగా ట్రెండ్ అవుతున్నాయి. నివేదికల ప్రకారం, పాకిస్తాన్‌లోని ప్రజలు పెద్ద సంఖ్యలో 'పహల్గాం, పహల్గాం ఎటాక్, కాశ్మీర్, పుల్వామా, జమ్ము ' వంటి పదాల గురించి వెతుకుతున్నారు.ఈ ఉగ్రవాద ఘటన తరువాత భారతీయ సోషల్ మీడియాలో #PahalgamTerroristAttack, #Modi వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతుండగా, పాకిస్తాన్‌లో కూడా ఈ దాడిపై ప్రజల ఆసక్తి కనిపిస్తోంది. సోషల్ మీడియాలో పాకిస్తాన్ వినియోగదారులు ఈ దాడిపై వేర్వేరుగా స్పందిస్తున్నారు. ఈ దాడిపై పొరుగు దేశం పాకిస్తాన్ నుంచి ఒక అధికారిక ప్రకటన కూడా వచ్చింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ దాడిలో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఖండించారు. అయితే, సోషల్ మీడియాలో పాకిస్తాన్ వినియోగదారుల ప్రతిస్పందన ద్వారా ఈ ఘటన అక్కడ కూడా కలకలం రేపిందని స్పష్టమవుతోందిఅదే సమయంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదాన్ని భారతదేశం సహించదని ఆయన అన్నారు. అంతేకాదు దానికి తగిన ప్రతిస్పందన ఇస్తుందని అన్నారు. అలాగే ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఢిల్లీలోని ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, 'ఈ దాడి అమానుషమైనది మాత్రమే కాదు, సిగ్గుచేటు ప్రయత్నం. దీనికి స్పందన కచ్చితంగా బలంగా ఉంటుంది. చేసిన వాళ్లనే కాకుండా దీని వెనుక ఉన్న వారిని కూడా బయటకు లాగుతాం' అని అన్నారు.గూగుల్‌లో ట్రెండ్ అవుతున్న కీవర్డ్‌లు భారతదేశం మాత్రమే కాదు, పాకిస్తాన్ ప్రజలు కూడా పహల్గాం దాడికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారని స్పష్టంగా తెలుస్తోంది. సెర్చ్ ట్రెండ్స్ ద్వారా పాకిస్తాన్ పౌరులు భారత్‌పాక్ సంబంధాలపై దీని ప్రభావాన్ని గురించి ఆందోళన చెందుతున్నారని వెల్లడైంది.



## కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో (ఏప్రిల్ 25) :**

జమ్ముకాశ్మీర్ పహల్గంలోని పర్యటకుల బృందంపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తూ, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. శుక్రవారం వారి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ నుంచి ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ.. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించడం జరిగిందని, పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో (ఏప్రిల్ 25) :**

జమ్ముకాశ్మీర్ పహల్గంలోని పర్యాటకుల బృందంపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ సభ్యులు ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని, శ్రీరాంపూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు జల్లి సతీష్ మాట్లాడుతూ.. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతి చేకూరాలని, పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని, ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని, భారతదేశంలో అన్ని కులమత బేధాలు లేకుండా జీవించే హక్కు ప్రతి మనిషికి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్, చిలుముల విలాస్, ఉపాధ్యక్షులు కే తిరుపతి, నిలవేణి కుమారస్వామి, పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శులు కుశన్న పెల్లి సతీష్, కార్యదర్శులు జాగిరి రాజశేఖర్, ఎస్ కే పాషా, సహాయ కార్యదర్శి వేముల స్వామి, ముఖ్య సలహాదారులు జంజిపల్లి నర్సింగ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సరిహద్దుల్లో కవ్విస్తున్న పాకిస్తాన్

- **ధీటుగా సమాధానమిస్తున్న భారత్**
- **లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లి హతం**

**జర్నలిస్ట్ డైరీ, న్యూఢిల్లీ(ఏప్రిల్ 25):**

పహల్గాంలో పాక్ టెర్రరిస్టుల ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు ఉగ్రదాడులకు ఏ సంబంధం లేదని చెబుతూనే పాకిస్తాన్ ఆర్మీ మరోసారి కాల్పులకు తెగబడింది. జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ పాక్ ఆర్మీ ఈ దుశ్చర్యకు పాల్పడింది. పాక్ సైన్యం కాల్పులకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు భారత సైన్యం ఆపరేషన్ కొనసాగిస్తోంది. బండిపోరాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లి హతమయ్యాడు. పహల్గాంలో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల ఏరివేతపై కొనసాగుతోన్న ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్ కౌంటర్‌లో టెర్రరిస్ట్ అల్తాఫ్ లల్లీ హతమయ్యాడు. పక్కా సమాచారంతో భారత బలగాలు అక్కడికి వెళ్లగా టెర్రరిస్టులు కాల్పులు జరపగా, భారత సైన్యం ఎదురుకాల్పులతో బదులిచ్చింది. ఈ కాల్పుల్లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ హతం కాగా, ఇద్దరు భారత జవాన్లకు గాయాలయ్యాయి. పాక్ ఆర్మీ నియంత్రణ రేఖ వెంట కాల్పులు మొదలుపెట్టగానే, స్పందించిన భారత ఆర్మీ ఎదురుకాల్పులు జరుపుతోందని అధికారులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.



మంగళవారం నాడు పహల్గాంలో పర్యాటకులపై ద రెసిస్టెంట్ ఫోర్స్ కాల్పులు జరిపి 26 మంది పౌరులను హత్య చేసింది. వీరిలో ఇద్దరు విదేశీయులు ఉండగా, మరో ఇద్దరు స్థానికులు అని అధికారులు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొనగా.. పాక్ ఎదురు దాడులకు దిగేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో నియంత్రణ రేఖ వెంట శుక్రవారం ఉదయం కాల్పులు జరిపింది. పాక్ టెర్రరిస్టుల ఉగ్రదాడులతో విసిగిపోయిన భారత ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకోనుందని ప్రచారం జరుగుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం రద్దు చేసుకోవాలని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భావిస్తోందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుని, ప్రకటన చేసే అవకాశం లేకపోలేదు అని తాజా నివేదిక చెబుతోంది. పాక్‌ను సింధు జలాల నిషేధంతో దెబ్బకొట్టగా.. దేశంలోని పాక్ పౌరులు సాధ్యమైనంత త్వరగా పాక్ వెళ్లిపోవాలని సూచించింది. అట్టారి, వాఘా సరిహద్దు సైతం మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సింధు జలాల ఒప్పందంపై నిషేధం విధిస్తూ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. భారత ప్రభుత్వ నిర్ణయాన్ని పాక్ జలశక్తి శాఖకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ లేఖ రాసింది. పహల్గంలో జరిపిన ఉగ్రదాడి గతంలో జరిగిన ఉగ్రదాడులకు భిన్నంగా ఉందని తెలుస్తోంది. గతంలో భారత్ లో ఎవరు కనిపించిన వారిని లక్ష్యంగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు, పాక్ ఆర్మీ కాల్పులు జరిపేది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రజల మతాన్ని తెలుసుకుని మరీ కాల్పులు జరిపి మారణహోమం సృష్టించారు. కొందరు ఐడీ కార్డులు పరిశీలించి వారు ముస్లిం కాదు అని నిర్ధారించుకుని మరీ ద రెసిస్టెంట్ ఫోర్స్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.



## కార్మిక సంఘాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- **సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపు**

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో (ఏప్రిల్ 25);**

కార్మిక సంఘాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. దండేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయు మండల కన్వినింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం కామ్రేడ్ భూమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. మే 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, ఇందులో భాగంగా ఏప్రిల్ 27న జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సదస్సులో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా సీఐటీయూ అఖిల భారత నాయకులు సాయి బాబా, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు హాజరువుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడులకు నిరసనగా ముస్లిం సోదరుల క్యాండిల్ ర్యాలీ

**జర్నలిస్ట్ డైరీ, సరూర్ నగర్ (ఏప్రిల్ 25):**

సరూర్ నగర్ డివిజన్ ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు మహమ్మద్ సలీమ్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహెల్గాంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్ మాతాకీ జై అంటూ, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ సరూర్నగర్ మున్సిపల్ ఆఫీస్ నుండి కొత్తపేట్ చౌరస్తా దాకా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సౌదీ అరేబియా ప్రెసిడెంట్ హమీద్ భాయ్, మథిన్ భాయ్, ఫిరోజ్ భాయ్, యూసుఫ్ భాయ్, ఆమీర్ భాయ్, అన్వర్ బాయ్, సమీర్, నరేష్, రమేష్, జగదీష్, షఫీ, ఇంతియాజ్, మహేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గంగా, జమున, తైజీ, హిందూ, ముస్లిం భాయ్.. భాయ్.. ఐక్యమత్యంతో క్యాండిల్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.



## తుర్కయాంజల్‌లో ''జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్''

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**

తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో.. " జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..." కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సెక్రెటరీ కొత్త కుర్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. డీసీసీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, రాష్ట్ర సేవాదళ్ నాయకులు మంకాల దాస్, గడిన్నారం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భాస్కరా చారి, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొత్త కురుమ యశ్వంత్, మాజీ కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సామ భీమ్ రెడ్డి, కాకుమను సునీల్, లిక్కి వెంకట్ రెడ్డి, శ్యామల, గుండా శ్రీశైలం భాస్కరరావు గుండ్ల అర్జున్, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పాల్గొన్నారు.



## యుద్ధం వస్తే.. ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత?


భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడితో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది.

విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది.మరోవైపు.. సైనిక పరంగా, ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్30 ఎంకేఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్17, ఎఫ్16, మిరాజ్) ఉన్నాయి. యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది.

ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళ్లు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబర్ మిస్సైళ్లు ఉన్నాయి.పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది.యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

## ప్రపంచ గణిత శిఖరాలపై భారతదేశపు కీర్తి

- **(నేడు మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి)**




అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు. కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు. అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు.

1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా॥వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877 1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారత దేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన నంబర్ థియరీ', 'మాక్ తీటా ఫంక్షన్స్' చాలా ప్రసిద్ధి పొందాయి. వీటి ఆధారంగా ఆధునికంగా కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 198687 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది. గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును 'జాతీయ గణితదినోత్సవం'గా ప్రకటించింది.

**(పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

# పీఓకే విలీనమే పరిష్కారమా..?





పహల్గామ్‌లో ఉగ్రదాడితో అందాల కశ్మీరం.. అల్లకల్లోలంగా మారింది. ఉగ్రతూటాకు ఆ ప్రాంతం అల్లాడిపోయింది. ముష్కరుల రాక్షసకాండకు 26 మంది అమాయకులు బలయ్యారు. దీంతో భారత్, పాక్ మధ్య వివాదం మరింత ముదిరింది. భారత్ సరిహద్దుల్లో ఆయుధాలు సిద్ధం చేసుకుంటూనే... పాక్‌కు వెన్నులో వణుకుపుట్టేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఖరాకండిగా పాక్‌తో దౌత్య సంబంధాలు తెంచేసుకుంది.పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా, రష్యా, చైనా, శ్రీలంక, ఇటలీ, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలుదేశాలు ఖండించాయి. ఉగ్రవాదుల ఏరివేతకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై పోరాటంలో మద్దతుగా ఉంటామని ప్రకటించాయి. దీంతో ప్రపంచదేశాల సపోర్టుతో పాక్‌ను భారత్ ఒంటరిని చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది.ఇటు జీ20 దేశాల రాయబారులతోనూ భారత విదేశాంగ శాఖ భేటీ అయ్యింది. దౌత్యవేత్తలకు పహల్గామ్ ఉగ్రదాడి గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు భారత విదేశాంగ అధికారులు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న తీరును... భారత్‌పై పాక్ పదేపదే కవ్వింపులకు దిగుతున్న పరిణామాలను దౌత్యవేత్తలకు తెలియజేశారు. పాక్ కుట్రలను ఇటు అఖిలపక్ష సమావేశంలోనూ వివరించింది కేంద్రం. రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాక్ తీరుపై అన్నిపార్టీలు కన్నెర్ర చేశాయి. పాక్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా స్వాగతిస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం మద్దతిచ్చారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ విలీనం' భారత్‌లో రాజకీయంగా, భద్రతపరంగా అత్యంత చర్చనీయమైన అంశం. ఈ విషయంపై భారత్‌లో ప్రభుత్వ విధానాలూ, ప్రజల భావోద్వేగాలూ గట్టి స్థాయిలో ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడితో మరోసారి పీఓకే విలీనంపై జోరుగా చర్చ జరుగుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటన దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. అయితే, ఈ దాడిని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేసిందా? పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం జరిగి త్వరలోనే పీఓకే విలీనం అవుతుందా? దాయాది పాకిస్థాన్ కుట్రలకు అడ్డుకట్ట పడుతుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతుందని చెబుతున్నారు.ఇదే సమయంలో తాజాగా, ప్రముఖ జ్యోతిషుడు ఏడాది కిందట చెప్పిన జోస్యం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పహల్గామ్ దాడి పీఓకేలోని చాలా భూభాగాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోడానికి కీలక అవకాశం కల్పించిందని, ఈ విషయంలో ఆర్మీ విజయం సాధిస్తుందంటూ రుద్ర కరణ్ ప్రతాప్ అనే జ్యోతిషుడు అంచనా వేశారు. గతంలో ఈయన చెప్పిన జోస్యాలు ఫలించడంతో దీనిపై నమ్మకం పెరిగింది. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ జ్యోతిషుడు.. ప్రధాని మోదీ, పీఓకే స్వాధీనం గురించి జాతకం చెప్పడం విశేషం.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కుజ మహాదశలోకి ప్రవేశించారని, మూడోసారి ఆయన పదవిలోకి వచ్చి.. దేశ భూభాగానికి సంబంధించిన వివాదాలపై దృష్టిసారించి సత్ఫలితాలు సాధిస్తారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏప్రిల్ 2025 నుంచి సెప్టెంబరు 2025 మధ్య భారత్‌లో విలీనం అవుతుందని 2024 ఏప్రిల్ 6న ట్వీట్ చేశారు. దీనికి ప్రత్యేక క్రెడిట్ లేదా గుర్తింపు అవసరం లేదంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం అప్పట్లో తాను పెట్టిన పోస్ట్‌ను జ్యోతిషుడు రీపోస్ట్ చేస్తూ.. ''ఏప్రిల్ 22, 2025 నాటి సంఘటనలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి.. పహల్గామ్‌లో జరిగిన ఒక దారుణమైన, పిరికిపంద ఉగ్రవాద దాడి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను రేకెత్తిస్తుంది.. ఈ సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని గణనీయమైన భాగాన్ని భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది'' అని ట్వీట్ చేశారు.

దేశ విభజన అనంతరం 1947లో పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్‌లోకి కొంత భూభాగమే పీఓకే. దీనిని అధికారికంగా తమ భూభాగంగా భారత్ భావిస్తుంది. సంవిధాన పరంగా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మొత్తం భారత్‌లో భాగమే. పీఓకేను స్వాధీనం తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని భారత పార్లమెంటు 1994లో ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా.అయితే, విలీనం అంత ఆషామాషీ కాదు. ప్రస్తుతం పాకిస్థాన్ అధీనంలో ఉన్న పీఓకేలో పాక్ సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇటీవల అక్కడ హమాస్ నేతల పర్యటన, ఉగ్రవాద శిబిరాల ఉనికిపై భారత్‌కు ఆగ్రహాన్ని కలిగించాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో PoKపై కేంద్రం మరింత దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. రాజకీయదౌత్యపరంగా: అంతర్జాతీయంగా పాక్‌పై ఒత్తిడి తెచ్చి, దానిని భారత్‌కు తిరిగి అప్పగించే మార్గం (కానీ ఇది చాలా కష్టం).రక్షణ చర్య: సైనిక మార్గంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం. అయితే, ఇది పూర్తి స్థాయి యుద్ధానికి దారితీయవచ్చు.ప్రజా ఉద్యమాల ద్వారా: పీఓకే లో నివసించే ప్రజలు పాకిస్థాన్ పాలనపై అసంతృప్తిగా ఉండటం, స్వేచ్ఛను కోరడం దీన్ని భారత్ అనుకూలంగా మలచుకోవడం.ఇటీవల కేంద్రంలోని పెద్దలు కొన్ని సందర్భాల్లో పీఓకేను స్వాధీనం చేసుకుంటామని బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సరిహద్దు ఉగ్రవాదంపై తీవ్ర స్థాయిలో స్పందిస్తున్న నేపథ్యంలో PoKపై మరింత దృష్టిసారించే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ ప్రయత్నాలు ఎంత వరకు సఫలమవుతాయో? జోస్యం ఫలిస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

SV6 NEWS
సమగ్ర సమాచార వారధి
SV6 దైవమ్
ఆధ్యాత్మిక వారధి
24/7 SV6 NEWS
మరియు
ఆధ్యాత్మిక వారధి SV6 దైవమ్ యూట్యూబ్
ప్రసారాలు అనునిత్యం మీకోసం





# భూ భారతి చట్టంతో రైతుల సమస్యల పరిష్కారం

- **జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**

భూ భారతి చట్టం2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం2025 పై మాడుగుల వాసవి ఫంక్షన్ హాల్, ఆమనగల్ లక్ష్మీ గార్డెన్ లో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కల్వకుర్తి నియోజకవర్గం శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూ భారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ,విఆర్ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదాబైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్‌బిలో ఉన్న భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూ భారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాడుగులలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34 మంది లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. అంతేకాకుండా స్థానికంగా లంబాడీలకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆధీనంలో 54 బోరు మోటర్లను ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన బోరు మోటర్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం

- **చెక్కుల పంపిణీలో పాల్గొన్న పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 55 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని వ్యాఖ్యానించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంను అందిస్తుందని, దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని, మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన అరెకపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, కోనేరు ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, మారేళ్ల శ్రీనివాస్, దాత్రి గౌడ్, చంద్రారెడ్డి, చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, పురేంధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

- **పాల్గొని ఆవిష్కరించనున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, పాలేరు (ఏప్రిల్ 25)**

మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు, మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన విగ్రహం కాకుండా, బిఆర్ఎస్ హయంలో తెలంగాణ ప్రభుత్వంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కందాల ఉపేందర్ రెడ్డి, నేడు ఆవిష్కరించనున్నట్టు వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూస్తున్నారు

- **ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**




కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో మహబూబ్ నగర్ న్యూ టౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆయన మాట్లాడిన ప్రసంగాన్ని ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని అన్నారు. వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని, అంతే కాకుండా సభకు వచ్చే నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా వచ్చి తిరిగి వెళ్లాలని భద్రతాపరమైన సూచనలను సూచించారు.

# ప్రముఖ న్యాయవాదికి జన్మదిన శుభాకాంక్షలు..

- **రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయ పాలక మండలి సభ్యులు**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ జన్మదినం సందర్భంగా ఆయన కార్యాలయంలో షాద్ నగర్ బైపాస్ లో గల శ్రీశ్రీశ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయం పాలక మండలి సభ్యులు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచితనానికి మారు పేరుగా, న్యాయవాది వృత్తిలో పేదలకు సమాజ సేవ చేస్తూ పట్టణంలో మంచికి మారు పేరుగా నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయం పాలన మండలి సభ్యులు నడికూడ నర్సింలు యాదవ్, నడికూడ ఆంజనేయులు యాదవ్, నడికూడ బాలస్వామి యాదవ్, మేస్త్రీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**



హైదరాబాద్ లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో యువ పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ సమ్మిట్ ఉద్దేశ్యాలను వివరిస్తూ, శాంతి, అహింస, ఆర్థిక సమానత్వం వంటి అంశాలపై చర్చలు జరిగే కీలక వేదికగా ఇది నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలపై ఆధారపడి ఈ సమ్మిట్ నిర్వహించబడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 100 దేశాలకు చెందిన 450 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతుండటం గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇలాంటి గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించడం ఒక గొప్ప గౌరవమని ఎంపీ వ్యాఖ్యానించారు. తెలంగాణ పేరు ప్రపంచ మ్యాప్లో నిలిపే ఈ కార్యక్రమంలో విశేష ఆసక్తితో పాల్గొన్నారు. విదేశీ ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు పంచుకున్నారు. ఎంపీ ఈ సమ్మిట్ వల్ల యువతకు ఆత్మవిశ్వాసం పెరిగి, అవకాశాలు విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎంపీ సామల కిరణ్, వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.


Date.25.04.202
PRESS NOTE
as been decided to suspend visa services to Pakistani nationals
nediate effect.
existing valid visas issued by India to Pakistani nationals s
oked with effect from 27 April 2025.
dical visas issued to Pakistani nationals will be valid only till 29 .
25.
may be noted that the revocation of visas specified in the al
ision does not apply to holders of Long Term Visas (LTVs)
lomatic and official visas.
ari Border shall remain open for departure to Pakistanis
04.2025
advised to all Pakistani Nationals staying in Telangana to fo
s to avoid any legal action.
DIRECTOR GENERAL OF POLI
TELANGANA, HYDERABAD.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో తెలంగాణ డీజీపీ జితేందర్ అప్రమత్తం అయ్యారు. హైదరాబాద్‌లో దాదాపు 200 పైచిలుకు పాకిస్తానీలు ఉన్నారని సమాచారం అందడంతో హైఅలర్ట్ ప్రకటించారు. తక్షణమే తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వదిలి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామని.. ఆలోపే వెళ్లిపోవాలని ఆదేశించారు. మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని.. ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా తెలంగాణలో ఉండాలనుకుంటే ఊరుకునేది లేదని.. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఈనెల 30 వరకు అటారి వాఘ బార్డర్ ఓపెన్ ఉంటుంది.. హైదరాబాద్2లో 208 మంది పాకిస్తానీయులు ఉన్నారు.. హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై నిఘా పెట్టామని డీజీపీ జితేందర్ రెడ్డి తెలిపారు.

అంతకుముందు.. పాకిస్తానీయులు (Pakistanis) 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్తానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.



## ఉగ్రదాడికి నిరసిస్తూ
# ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

- **ఇది మానవత్వంపై దాడి, దేశంపై దాడి**
- **ఉగ్రవాదం నశించాలి! హిందుస్తాన్ జిందాబాద్!! పాకిస్తాన్ ముర్దాబాద్ !!! అంటూ మిన్నంటిన నినాదాలు**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**

కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా ముస్లిం మతపెద్దల పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి ఘతుకానికి పాల్పడిన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి చర్యలకైనా భారత దేశం ముస్లిం ల మద్దతూ ఉంటుందని తెలిపారు. ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. భారతదేశంలో హిందూ ముస్లిం లు అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉన్నారని దీన్ని విచ్చిన్నం చేయాలనీ ఉగ్రవాదులు చేసే కుట్రలు ఎన్నటికీ సఫలం కావని ఈ సందర్బంగా వారిని హెచ్చరించారు. ఈ సందర్బంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అటుపిమ్మట స్థానిక తహశీల్దార్ పార్థసారధికి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హాఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హాఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్, సర్వర్ పాషా, షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్, జమృద్ ఖాన్, రబ్ జామి, జాకీర్ హుస్సేన్, అసద్, గౌస్ జానీ, మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్, ముస్తాక్ హుస్సేన్, పాషా, తాహేర్, ఖదీర్, సలీం, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మనిషి దాహార్తిని తీర్చడమే
# మానవతాధర్మం

- **మంగ అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం ఏర్పాటు..**
- **ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 25):**

మనిషికి నీటి దాహం తీర్చడమే మానవతా ధర్మమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో మంగ అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన కేతిరిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవికాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటే సేవా మార్గం చలివేంద్రం ఏర్పాటని అభిప్రాయపడ్డారు. ఈ సందర్బంగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని, తమ మానవత్వాన్ని చాటాలని కోరారు. మండుటెండలో పాదాచారులకు, సర్కారు దావాఖానాకు వచ్చే రోగులకు, ప్రజలకు స్వచ్ఛమైన అంబలిని, త్రాగునీరును అందించడం మంచి పరిణామమని, దీనిని ఏర్పాటు చేసిన మంగ అశోక్ ను వెంకన్న బాబు అభినందిస్తూ.. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ నేత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, బసవేశ్వరప్ప, ఖదీర్, రాయికల్ శ్రీను, మంగ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘు నాయక్, మహిళా నాయకురాలు రమాదేవి, సామాజికవేత్త, ఇబ్రహీం తదితరులు పాల్గొని నిర్వాహకుడు మంగా అశోక్ ముదిరాజ్ ను అభినందించారు.

జర్నలిస్ట్ డైరీ తెలుగు దినపత్రిక




## పుల్వామా నిందితుల నివాసాలు పేల్చివేత

**జర్నలిస్ట్ డైరీ , జాతీయం (ఏప్రిల్ 25)**
పహల్గాం ఘటనలో నిందితులుగా భావిస్తున్న ఇద్దరు ఆదిల్ హుస్సేన్ తోకర్, ఆసిఫ్ షేక్ ల నివాసాలను ఆర్మీ కూల్చివేసింది. గురువారం రాత్రి సైన్యం ఆ ఇద్దరి నివాసాల్లో పేలుగు పదార్థాలు పెట్టి పేల్చి వేసింది. తోకర్ అనంతనాగ్ జిల్లాకు, ఆసిఫ్ పుల్వామా జిల్లాకు చెందినవాడు. ఘటనలో పాలు పంచుకున్న మరో ఇద్దరి పాకిస్థాన్ దేశస్థుల పై 20 లక్షల బహుమతి ప్రభుత్వం ప్రకటించింది




## ఆపరేషన్ కగార్ లో పైచేయి సాధిస్తున్న బలగాలు

**జర్నలిస్ట్ డైరీ , వరంగల్ (ఏప్రిల్ 25)**
ములుగు చత్తీస్గఢ్ లోని బీజాపూర్ అటవీ ప్రాంతంపై భద్రతా దళాలు పట్టు సాధిస్తున్నాయి. రెండు రోజులుగా పూజారికాంకేర్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు కొనసాగాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులను గుర్తించారు. మృతులంతా మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాకు చెందిన గెరిల్లా దళ సభ్యులు. మావోయిస్టు డంపులను స్వాదీనం చేసుకుంటూ ముందుకు బలగాలు కదులుతున్నాయి. కర్రెగుట్టల్లో సాయుధ బలగాలు నూతనంగా మూడు బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకున్నాయి. మరోవైపు వెంకటాపురం వైపు కూంబింగ్ కు ఎండ తీవ్రత అడ్డంకిగా మారింది. ఎండల తీవ్రతకు నిన్నటి వరకు 21మంది జవాన్లు అస్వస్థతకు గురయ్యారు. 15మందికి తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో హెలికాప్టర్ లో వెంకటాపురం ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. కర్రెగుట్టలను పూర్తిగా స్వాదీనం చేసుకునే వరకు ఆపరేషన్ కొనసాగునుంది.

## హైదరాబాద్లో 200 మందికి పైగా పాకిస్థానీయులు వాళ్ళను వెనక్కి పంపాలి

- **రేవంత్ ప్రభుత్వానికి అమిత్ షా ఆదేశాలు**

**జర్నలిస్ట్ డైరీ , హైదరాబాద్ (ఏప్రిల్ 25)**



రేవంత్ ప్రభుత్వానికి అమిత్ షా ఆదేశాలు పాకిస్థానీయులను వెనక్కి పంపాలపి రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. పహల్గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసారు. ఈ విషయమై ఆయా రాష్ట్రాల సీఎం లకు అమిత్ షా ఫోన్ చేసారు. కాగా హైదరాబాద్లో 200 మందికి పైగా పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.




## జనసేన మానవహారం

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**
పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతులకి సంతాప సూచకంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు ఉదయం విజయవాడలో మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు సామినేని ఉదయ భాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ, రావి సౌజన్య, మల్లెపు విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై దాడిపట్ల ముస్లిం సంఘాల నిరసన..

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**

ఆళ్లగడ్డ
జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై సాయుధ ముష్కరుల దాడిని ఆళ్లగడ్డ ముస్లిం సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మసీదులో ప్రార్థనలు నిర్వహించి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాషా లు మాట్లాడుతూ ఇది అత్యంత హేయమైన చర్య అని.. ఇస్లాంలో ఇటువంటి మతపరమైన చర్యలకు తావు లేదని పేర్కొన్నారు.

# వంశీ ఇంకెన్నాళ్లు...

- **వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదా .**



జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)
గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.

### కేడర్ లోనూ నిరుత్సాహం

గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకుల తోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం .ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ.. కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ.. నెలలు గడిచి పోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వైసీపీలో అలజడి రరేగింది. ఇంకా పార్టీని నమ్ముకుని ఇక్కడే ఉంటే కష్టమనిభావిస్తున్న వారు.. జెండా మార్చేసేందుకు రెడీ అయ్యారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక మంది కార్యకర్తలు.. గత రెండు రోజుల్లోనే టీడీపీ, జనసేనల బాటపట్టడం గమనార్హం

## తిరుపతి స్టేషన్ రూ.850 కోట్లతో అభివృద్ధి పనులు

- **ఆంధ్రప్రదేశ్లో రైల్వే స్టేషన్లు కొత్త అందాలు**

**జర్నలిస్ట్ డైరీ ,తిరుపతి (ఏప్రిల్ 25)**




ఆంధ్రప్రదేశ్లో రైల్వే స్టేషన్లు కొత్త అందాలను అద్దుకుంటున్నాయి.. అమరావతికి కీలకంగా ఉన్న రైల్వే స్టేషన్లకు మహర్దశ వస్తోంది. అమరావతి సమీపంలోని మంగళగిరి రైల్వే స్టేషన్తో పాటుగా విజయవాడ రైల్వే స్టేషన్ కేంద్రం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూపురేఖలు మారబోతున్నాయి.. అత్యాధునిక సదుపాయాలతో స్టేషన్ను అభివృద్ధి చేయనున్నారు. ఈ పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ త్వరలో విమానాశ్రయంలా మారనుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.850 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నారు. రైల్వే బోర్డు దీనికి సంబంధించిన డీపీఆర్ను ఆమోదించాల్సి ఉంది.. ఆమోదం రాగానే పనులు మొదలవుతాయి. విజయవాడ రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కీలకమైనది.. ఇక్కడ ప్రతిరోజు లక్ష మంది ప్రయాణికులు, అదే పండుగలు, సెలవు రోజుల్లో ఈ సంఖ్య రెండు లక్షల వరకు ఉంటుంది. మొత్తం 10 ప్లాట్ఫాంలు ఉన్నాయి.. ప్రతిరోజు 250కి పైగా ప్రయాణికుల రైళ్లు, 80 గూడ్సు రైళ్లు విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. విజయవాడ రైల్వే స్టేషన్కు ఐదు ప్రవేశ ద్వారాలతో అరుదైన గుర్తింపు పొందింది. ప్రతి ఏటా ఏకంగా రూ.500 కోట్ల ఆదాయం వస్తుండటంతో గతేడాది బెజవాడ రైల్వే స్టేషన్ ఎన్ఎస్జీ 01 హోదా కూడా పొందిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం స్టేషన్లో ఉన్న ప్రవేశ ద్వారాలు చిన్నగా ఉన్నాయి.. వాటిని వెడల్పు చేయనున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ఎక్కువ స్థలం కేటాయిస్తారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్లు, భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. స్టేషన్ మొత్తం కొత్తగా కనిపించేలా మార్పులు చేస్తారు. లైటింగ్, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలను విశాలంగా నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల కోసం మంచి విశ్రాంతి గదులు, ఏసీ, నాన్ ఏసీ గదులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. రిజర్వేషన్ కేంద్రాలు, వెయిటింగ్ హాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర షాపులు కూడా ఉంటాయి.విజయవాడ రైల్వే స్టేషన్లో సౌకర్యాలు పెంచుతున్నా ప్రయాణికుల రద్దీకి సరిపోవడం లేదు. విశ్రాంతి గదులు, ప్లాట్ఫాంలు, లిఫ్టులు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నాయి. ఈ మేరకు అమరావతి రాజధాని కావడం వల్ల రాబోయే ఐదేళ్లలో విజయవాడ స్టేషన్కు రద్దీ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేషన్ను అభివృద్ధి చేయాలని డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించారు.డీపీఆర్కు వీలైనంత త్వరగా కేంద్రం ఆమోద ముద్ర వేసేలా రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు ప్రయత్నిస్తే అభివృద్ధి పనులు మొదలవుతాయంటున్నారు. అంతేకాదు అమృత్ పథకం కింద కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని రాయనపాడు, గుణదల, గుడివాడ, మచిలీపట్నం రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. గుణదల పనులు దాదాపు పూర్తికాగా.. రాయనపాడు పనులు కూడా త్వరలో పూర్తవుతాయని చెబుతున్నారు అధికారులు.

### కాళేశ్వరం నిరుపయోగమైనా.. రికార్డుస్థాయిలో పంటలు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 25):**
ప్రాజెక్టుల అంశంలో బిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి అని నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంతో అద్భుతం సృష్టిస్తున్నామని రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. ఎన్డిఎస్ఎ నివేదిక చూసిన తర్వాతైనా సిగ్గుపడాలి అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలే డిజైన్ చేశారని వాళ్లే నిర్మించారని ఆరోపించారు. మేడిగడ్డ, సుందిళ్ల నిరుపయోగంగా మారాయని అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా.. రికార్డుస్థాయిలో పంటలు వచ్చాయని తెలిపారు.అబద్ధాలను గొప్పగా చెప్పుకొని బతకాలని బిఆర్ఎస్ అనుకుంటోందని.. రైతులకు బిఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్డిఎస్ఎ రిపోర్టుపై అధ్యయనం చేస్తామని.. వచ్చే కేబినెట్ భేటీలో ఎన్డిఎస్ఎ రిపోర్టుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరాన్ని.. బిఆర్ఎస్ నేతల జేజులు నింపుకోవడానికే కట్టారని ఆరోపించారు.

# తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం

**జర్నలిస్ట్ డైరీ ,తెలంగాణ (ఏప్రిల్ 25)**
చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది.కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలింది.
సిద్దిపేట సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుండి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత పాదయాత్ర చేపట్టారు. అమర వీరుల కు నివాళ్లు అర్పించి.. జెండా ఊపి పాదయాత్ర ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుండి పాదయాత్రలో బయలుదేరినటువంటి విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది 27వ తేదీన వరంగల్ లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావాభావ సంబంధం ఉంది. ఆనాటి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష కైనా, 2001లో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైన సందర్భమైన సిద్దిపేటకు పేగు బంధం ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిన నాడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారు. గాలి బుడగ లాంటిది పాలపొంగు లాంటిదని అమాసకు పుట్టింది పున్నానికి పోతది అని కూడా అన్నారు. మనల్ని అన్న వాళ్లు ఆగమయ్యారు తప్ప టిఆర్ఎస్ పార్టీ ఆగం కాలేదు. చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా చరిత్రలో నిలిచింది. కేసీఆర్ గారి నాయకత్వంలో అంబేద్కర్, గాంధీల మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు బోధించు, సమీకరించు, పోరాడు అని అన్నారు. అదే పద్ధతిలో కెసిఆర్ గారు, ప్రొఫెసర్ జయశంకర్ గారు ప్రజలందరికీ తెలంగాణ ఎందుకు అవసరమో బోధించారు. సమైక్యవాదులపై, ఢిల్లీ పెద్దలపై పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారు. 1969లో చాలామంది అమరులయ్యారు. ఎంతోమంది విద్యార్థులు మరణించారు. పోలీస్ కాల్పుల్లో 369 మంది చనిపోయారు. ఆనాటి హింసను దృష్టిలో పెట్టుకొని మలిదశ ఉద్యమంలో కేసీఆర్, గాంధీ చూపిన బాటలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపారు.



# అమరావతి రైతుల, మహిళలకు గొప్ప అవకాశం

- **అమరావతి మహిళ రైతుల సంతోషం**

**జర్నలిస్ట్ డైరీ ,విజయవాడ (ఏప్రిల్ 25)**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం కోసం ప్రధాని మోదీ వచ్చే నెల 2వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఈ సందర్భంగా పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ప్రధాని చేతుల మీదుగా జరగనున్నాయి. అయితే ఈ సందర్భంగా అమరావతిలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు కూటమి సర్కార్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇక ప్రధాని సభలో రాజధాని ప్రాంత రైతులు, మహిళలకు గొప్ప అవకాశం కల్పించనున్నారు.గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం 3 రాజధానుల ప్రకటన చేసిన తర్వాత.. అమరావతి ప్రాంత రైతులు, మహిళలు చేసిన అసమాన పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అమరావతిని రాజధానిగా కొనసాగించాలని.. 3 ఏళ్లకు పైగా నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై టీడీపీజనసేనబీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధించి.. అధికారంలోకి వచ్చింది. దీంతో మళ్లీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే గతంలో 2014లో అమరావతి ప్రారంభోత్సవానికి పునాది రాయి వేసిన ప్రధాని మోదీ.. ఇప్పుడు మరోసారి అమరావతి నిర్మాణంలో పాలుపంచుకోనున్నారు.ఈ క్రమంలోనే అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు మే 2వ తేదీన ప్రధాని మోదీ.. ఆంధ్రప్రదేశ్ రానున్నారు. అమరావతి రాజధాని, సీఆర్డీఏ పరిధిలో సుమారు రూ.లక్ష కోట్లతో చేపట్టే పనులకు నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. అదే సమయంలో భారీ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు 5 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. అయితే సభస్థలి వద్ద మొత్తం 3 వేదికలు ఏర్పాటు చేయనున్నారు. ఈ సభలో అమరావతి ప్రాంత రైతులు, మహిళలకు గొప్ప అవకాశం కల్పించనున్నారు. 3 వేదికల్లో ఒకదానిపై 30 మంది అమరావతి రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను కూర్చునేందుకు అవకాశం కల్పించనున్నారు.5 లక్షల మంది రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏపీ సర్కార్ అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రధాని మోదీ.. హెలిప్యాడ్ దిగిన తర్వాత అక్కడి నుంచి సభాస్థలానికి చేరుకునే వరకు 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా అక్కడి ఏర్పాట్లను గుంటూరు పోలీస్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్, సీఆర్డీఏ, పోలీస్ అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. వాహనాలు, జనం రద్దీని నియంత్రించడం.. పార్కింగ్ సమస్యలను పరిష్కరించడంపై అధికారులకు నారాయణ సూచనలు చేశారు. మే 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి హెలికాప్టర్లో సభాప్రాంగణం వద్దకు వస్తారని తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతిలో పర్యటించిన సీఎం చంద్రబాబు వెంటనే రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రూ.41 వేల కోట్ల పనులకు టెండర్లు పూర్తై పనులు కూడా ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ పనులను ప్రధాని మోదీ చేతుల మీదుగా మళ్లీ ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం రాజధాని అమరావతిలో రూ.లక్ష కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?

- **నవ్యాంధ్ర రాజధాని పనులు ఇంకా ముందుకు..**

**జర్నలిస్ట్ డైరీ ,విజయవాడ (ఏప్రిల్ 25)**



నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలు చేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజధానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 3040 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నైకోల్‌కతాహైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 201519 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్5, ఎలివేటెడ్ కారిడార్13, నేషనల్ హైవే -13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా.. దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురు పెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.

దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.

అమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.



## అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు

- **ఇయర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులు**

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లీష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతే కాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలో లానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

## చంద్రబాబు మాస్టర్ ప్లాన్



- **మంద కృష్ణ మాదిగ కి రాజ్యసభ పదవి?**

**జర్నలిస్ట్ డైరీ ,విజయవాడ (ఏప్రిల్ 25)**

మంద కృష్ణ మాదిగ. పరిచయం అక్కర్లేని పేరు ఇది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలో ఆయన సుపరిచితం. జాతీయ స్థాయిలో సైతం తనదైన ముద్ర చాటుకున్నారు. ఎక్కడో ప్రకాశం జిల్లాలో 14 మంది యువకులతో మాదిగ దండోరాను ఆయన ప్రారంభించారు. ప్రతి మాదిగ గూడెంలో దండోరా జండా ఎగిరే విధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని విస్తరించారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను కొన్ని వర్గాలకే దక్కాయని.. అందరికీ విస్తరింపజేయాలన్న ధ్యేయంతో ఆయన చేపట్టిన ఉద్యమం జాతీయ స్థాయిలో సైతం కలిగితురాయిగా నిలిచింది. అందుకే అత్యున్నత న్యాయస్థానం సైతం ఎస్సీ వర్గీకరణకు జై కొట్టింది. దీంతో జాతీయస్థాయిలో సైతం మందకృష్ణ మాదిగ పేరు మార్మోగింది. ఇప్పుడు మందకృష్ణ మాదిగను రాజకీయంగా ప్రోత్సహించాలని ఎన్డీఏ నిర్ణయించుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ ద్వారా తనకు లభించిన రాజ్యసభ పదవిని సైతం ఆయన వదులుకున్నారు. దీంతో ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఖాళీ అయింది. ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ తరుణంలో రకరకాల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే ఈ సీటు బిజెపికి విడిచి పెట్టాలని ఆ పార్టీ పెద్దలు కోరినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు అన్నామలై పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మరోవైపు ఢిల్లీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీని సైతం ఏపీ నుంచి రాజ్యసభకు పంపిస్తారని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో మందకృష్ణ మాదిగ పేరు తెరపైకి వచ్చింది. దీని వెనుక చంద్రబాబు వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది.ఎస్సీ వర్గీకరణ చేపట్టి.. మెజారిటీ ఎస్సీ ఉప కులాల్లో ఎన్డీఏ కూటమి పార్టీలకు ఆదరణ పెరిగింది. ప్రధానంగా మాదిగ, రెల్లి ఉప కులాల నుంచి విశేష స్పందన వస్తోంది. వాస్తవానికి ఎస్సీ సామాజిక వర్గం ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు దారుగా ఉంది. కానీ 2024 ఎన్నికల్లో ఎస్సీల్లో స్పష్టమైన చీలిక కనిపించింది. దానిని అలాగే ఉంచుకోవాలంటే ఎస్సీ వర్గీకరణ అనేది చేయాలని చంద్రబాబు ప్లాన్. అందుకే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణం.. ఎస్సీ రిజర్వేషన్ అమలు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చిందో లేదో అమలు చేసి చూపించారు. అదే సమయంలో ఆది నుంచి ఎస్సీ వర్గీకరణ విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు మందకృష్ణ మాదిగ అనేక సందర్భాల్లో మద్దతు తెలిపారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తెలంగాణలో సైతం బిజెపికి మద్దతు ప్రకటించారు. రెండు చోట్ల ఎన్డీఏ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేశారు. అందుకే ఇప్పుడు మందకృష్ణ మాదిగ పేరును తెరపైకి తెచ్చి.. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీఏ లబ్ధి పొందేలా ప్లాన్ చేస్తున్నారు చంద్రబాబు.వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలోఅధికారంలోకి రావాలన్నది బిజెపి ప్లాన్. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగానే బీసీ నేత కృష్ణయ్యకు రాజ్యసభ పదవి ఇచ్చింది. ఇప్పుడు మందకృష్ణ మాదిగ కు ఇస్తే.. బీసీలతో పాటు మాదిగ సామాజిక వర్గం బిజెపి వైపు వస్తుందన్నది ప్లాన్. ఇదే విషయాన్ని బిజెపి అగ్ర నేతలకు చంద్రబాబు వివరించినట్లు తెలుస్తోంది. మంద కృష్ణ మాదిగకు రాజ్యసభ పదవి ఇస్తే తెలంగాణతో పాటు ఏపీలో రాజకీయంగా లబ్ధి పొందవచ్చని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మొత్తానికైతే అనూహ్యంగా పెద్దల సభలో మందకృష్ణ మాదిగ అడుగుపెట్టడం ఖాయమని తేలుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.



## బెజవాడలో ఉగ్ర కదలికలు..!

- **నిఘా వర్గాలు అప్రమత్తం**

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**

విజయవాడలోకొందరికి సిమితోసంబంధాలపైకేంద్ర నిఘావర్గాలసమాచారంతోపరిశీలనకొనసాగుతోంది. పది మంది అనుమానితుల గుర్తించారు, వారి కదలికలపై నిఘా పెట్టారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.వీరంతా ఏసీ మెకానిక్‌లు,మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తున్నట్లు గుర్తించారు. ఒకప్పుడు నక్సల్స్, తర్వాత మావోయిస్టులకు షెల్టర్ జోన్ గా బెజవాడ వుండేది.

# బాలినేనికి చిక్కని పట్టు..

- **ఒంగోలు కార్పొరేటర్లు నమ్మడం లేదా..**

**జర్నలిస్ట్ డైరీ , ఒంగోలు (ఏప్రిల్ 25)**



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జనసేనలోకి వచ్చేందుకు ఎవరూ పెద్దగా సుముఖత వ్యక్తం చేయడం లేదని సమాచారం. అందుకే బాలినేని శ్రీనివాసులు రెడ్డి ఎంతగా ప్రయత్నించినా కొందరు నేతలు సున్నితంగా తిరస్కరిస్తుండగా, మరికొందరు నేతలు మాత్రం తాము వైసీపీని వదిలి రాలేమని తెగేసి చెబుతున్నారు. జిల్లాపై పట్టున్న నేతగా... బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఒకరకంగా మిగిలిన నేతలకు కూడా షాకింగ్ కు గురి చేశాయి.కానీ బాలినేని శ్రీనివాసులు రెడ్డి పార్టీని వీడితే అనేక మంది నేతలు కూడా ఆయన వెంట పోలోమంటూ క్యూ కడతారని భావించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అదే ఊహించారు. అందుకే బాలినేనికి అంత ప్రాధాన్యత ఇచ్చారు. కానీ బాలినేని చేరి నెలలు కావస్తున్నా ఒక్క పేరున్న నేత కూడా ప్రకాశం జిల్లా నుంచి రాకపోవడం జనసేనలోనూ చర్చనీయాంశమైంది. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు, హామీలు అమలు చేయకపోవడం, తిరిగి జగన్ పుంజుకునే అవకాశాలుంటాయన్న అంచనాలు వినపడుతుండటంతో నేతలు పార్టీని వీడి వచ్చేందుకు సుముఖంగా లేరని చెబుతున్నారు. బాలినేని వదలకుండా ప్రయత్నిస్తున్నా కార్పొరేటర్లు మినహా మరో ముఖ్యనేత ప్రకాశం జిల్లాలో ఆయన వెంట రాకపోవడానికి ఇదే కారణమని అంటున్నారు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక స్థానం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి.. నాటి వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో మంత్రిగా బాలినేని పని చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు.దీంతో బాలినేని సైతం కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి.. వైఎస్ జగన్ అడుగులో అడుగు వేసి నడిచారు. ఆయన ఒంగోలు ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలిచారు. ఇక 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి జగన్ కేబినెట్‌లో స్థానం సంపాదించారు. రెండున్నరేళ్ల తర్వాత జగన్ కేబినెట్‌ను పునర్ వ్యవస్థీకరించారు. దీంతో మంత్రి పదవిని బాలినేని కోల్పోయారు.అయితే వైఎస్ జగన్ కుటుంబంతో బాలినేనికి సమీప బంధుత్వం ఉంది. అయినా ఆయన్ని కేబినెట్ నుంచి తొలగించడంతో తీవ్ర మనో వేదనకు గురయ్యారనే గట్టి ప్రచారం అయితే జిల్లా గట్టిగానే సాగింది. అందువల్లే నాటి నుంచి పార్టీ అధిష్టానానికి ఆయన సాధ్యమైనంత దూరంగా ఉన్నారనే చర్చ సైతం సాగింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారానికి దూరమైంది. ఎమ్మెల్యేగా సైతం బాలినేని ఓటమి పాలయ్యారుపార్టీ వీడేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఇదే విషయాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ వద్ద కుండ బద్దలు కొట్టారు. బాలినేనికి నచ్చ జెప్పేందుకు పార్టీ అధినేతే కాదు.. అగ్రనేతలు సైతం ప్రయత్నించారు. కానీ బాలినేని మాత్రం వారి సూచనలు సలహాలు పట్టించుకోలేదు.



## ఏపీఎస్సీఎస్సీలో నోటిఫికేషన్లు

- **ఏపీఎస్సీఎస్సీలో నోటిఫికేషన్లు**
- **ఆంధ్రప్రదేశ్‌లో కోలువుల జాతర..**

**జర్నలిస్ట్ డైరీ , విజయవాడ (ఏప్రిల్ 25)**

ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీలో ఉద్యోగ నియామక ప్రక్రియలో వేగం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్న నోటి ఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలోనే నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించినా ఎస్సీ వర్గీకరణ కార్యరూపం దాల్చక పోవడంతో నోటిఫికేషన్లు ఆలస్యమయ్యాయి.ఏపీ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి. ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు అన్ని శాఖల్లో రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు పూర్తవగానే ఏపీపీఎస్సీ నోటి ఫికేషన్ల జారీ చేయాలని భావిస్తోంది.

శాఖల వారీగా భర్తీ చేయనున్న ఉద్యోగాలు అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 ఉన్నాయి. వీటిలో 30 పోస్టులు క్యారీ ఫార్వర్డ్ పోస్టులుగా ఉన్నాయి.అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు 691 ఉన్నాయి. వీటిలో 141 క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి.

డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్2 టెక్నికల్ అసిస్టెంట్: పోస్టులు 13 ఉన్నాయి.వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 10, దేవాదాయ శాఖలో ఈవో పోస్టులు 7, జిల్లా సైనిక సంక్షేమ అధికారుల పోస్టులు 7, ఇంటర్మీడియట్ విద్యలో లైబ్రేరియన్ పోస్టులు 2, ఉద్యానశాకలో హార్టికల్చర్ పోస్టులు 2, మత్స్య శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 2, భూగర్భ జలశాకలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు 2, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్యాటగిరీ 2 పోస్టులు 2, మునిసిపల్ శాఖలో సీనియర్ అకౌంటెంట్ పోస్టులు 11, టైపిస్ట్ పోస్టులు 1, అసిస్టెంట్ మోటర్ వెహికల్ పోస్టులు 1 ఉన్నాయి. వీటితో పాటు పలు క్యారీ ఫార్వార్డ్ పోస్టులు ఉన్నాయి.



## కశ్మీర్ కొండల్లో ఉగ్రవాదులు..

**జర్నలిస్ట్ డైరీ , జాతీయం (ఏప్రిల్ 25)**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. లష్కర్-ఎ-తొయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించిన ఈ దాడిలో 26 మంది, అందులో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఉగ్రవాదులు కార్బైన్‌లు, ఏకే-47 రైఫిళ్లతో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటన తర్వాత, కేంద్ర ప్రభుత్వం భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను మంజూరు చేసింది, ఉగ్రవాదులను అంతమొందించేందుకు తీవ్ర శోధన కార్యకలాపాలను ప్రారంభించింది. పహల్గాం దాడి తర్వాత, భారత సైన్యం, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా పూంఛ్, బారాముల్లా, పహల్గాం అడవుల్లో ఉగ్రవాదుల కోసం భారీ శోధనను ప్రారంభించాయి. హెలికాప్టర్‌లు, డ్రోన్‌లతో ప్రతి అంగుళాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించబడుతోంది, ఇందులో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన నెట్రా డ్రోన్‌లు 240 డిగ్రీల కవరేజ్‌తో రియల్-టైమ్ డేటాను అందిస్తాయి. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న EL/W-2090 రాడార్ సిస్టమ్స్ 450 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను గుర్తిస్తాయి. ఇస్రో ఉపగ్రహాల నుంచి పొందిన రియల్-టైమ్ ఇమేజరీ ఉగ్రవాదుల స్థానాలను ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతోంది.



## రోజూ రెండుసార్లు
# మజ్జిగ తాగండి..

- **లావుగా ఉండటం తప్పకాదు. కాని తగ్గటం చాలా అవసరం ...!**

**జర్నలిస్ట్ డైరీ , తెలంగాణ (ఏప్రిల్ 25)**

అందుకని ఉపవాసం ఉండకూడదు. కానీ ఒళ్ళు పెంచే ఆహారం తినకూడదని తెలుసుకోవాలి. శరీరపు బరువు సమతుల్యమై.. శరీరాకృతి పాడవకుండా ఉండాలంటే.. ఆత్మస్థైర్యం ఉండాలి. ఇంకా శరీరపు బరువును పెంచే నెయ్యి, తీపి పదార్థాలు, పెరుగు, మాంసం, వేపుడు కూరలు, నూనె వస్తువులు ముఖ్యంగా వేరుశెనగ నూనె, దుంపకూరలు, మినుముతో చేసే పదార్థాలు తినకండి. మజ్జిగ ఒళ్ళును పెరగనివ్వదు. రోజూ రెండుసార్లు మజ్జిగ తాగండి. అన్నం తినేముందు కనీసం నాలుగు గంటలు రాగి చెంబులో నిల్వ ఉంచిన నీటిని కొంచెం తాగండి. రోజూ పరగడుపున అరగ్లాసు గోరు వెచ్చని నీళ్ళలో చెమ్చాన్నర తేనె కలుపుకుని తాగండి. మధ్యాహ్నం నిద్రపోకండి. రాత్రి అన్నం తిన్నాక కనీసం వంద అడుగులు నడిచి అప్పుడు పడుకోండి.

ఇంకా అర గంట సేపు నడవటం, సూర్య నమస్కారాలు చేయడం మంచిది. ఇంకా మిరియాలు, అల్లం, పిప్పలి, ఉసిరికాయ, నిమ్మకాయ, జీలకర్ర, ధనియాలు, వాము.. వీటిని ఆహారంలో చేర్చుకోవాలి. చారు, కూర, పుదీనా చట్నీలో వీటిని చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.



# అనుష్క చేతిలో ఏడు సినిమాలు? ప్రభాస్ సినిమాలో కథానాయికగా..!

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్. పూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో వచ్చిన 'సూపర్' చిత్రంతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. 'విక్రమార్కుడు' మూవీతో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసింది. ఈ క్రమంలో వచ్చిన అరుంధతి ఆమెను స్టార్ హీరోయిన్‌గా మార్చింది.

**ఆ సినిమా కోసం లావైపోయిన అనుష్క**

బిల్లా, వేదం, పంచాక్షరి, ఖలేజా, మిర్చి, బాహుబలి, భాగమతి.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. సైజ్ జీరో సినిమా కోసం బరువు పెరిగింది కూడా! ఆ తర్వాత పెరిగిన బరువును తగ్గించుకునేందుకు అనుష్క నానా తిప్పలు పడింది. 2023లో వచ్చిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి అనే చిత్రంలో చివరిసారిగా కనిపించింది. రెండేళ్లుగా మళ్లీ వెండితెరపై కనిపించలేదు.

**ఏడు సినిమాలు?**

ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో ఘాటి అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం ఉంది. అలాగే మలయాళంలో కథనార్ మూవీ చేస్తోంది. ఇవి రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈ రెండింటిని కలుపుకుని అనుష్క చేతిలో మొత్తం ఏడు సినిమాలున్నాయంటూ ఫిల్మీదునియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. అనుష్క చేతిలో ఏడు సినిమాలున్నాయని.. కాకపోతే వాటి గురించి దర్శకనిర్మాతలెవరూ బయటకు చెప్పొద్దని కోరిందట!

**అందుకే సైలెన్స్**

సినిమా రిలీజ్‌కు ముందు జరిగే ప్రమోషన్స్‌లో మాత్రమే తన పాత్ర గురించి వెల్లడించాలని.. అప్పటిదాకా ఈ విషయాలేవీ బయటకు రాకూడదని నిర్మాతలను ఆదేశించినట్లు సమాచారం. ఆమె సైన్ చేసిన ఏడు ప్రాజెక్టుల్లో తెలుగులో 3, తమిళంలో 2, మలయాళంలో 2 సినిమాలున్నాయని తెలుస్తోంది. అందులో ఒక మూవీలో ప్రభాస్ (Prabhas)తో కలిసి నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో ఎంత నిజముందని తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే!



# ఓటీటీ ఉత్తమ నటిగా సమంత..

సమంత వరుణ్ ధావన్ నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్ : హనీబన్నీ'. ఈ సిరీస్‌లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతకు (Samantha) ఓటీటీ ఉత్తమ నటిగా అవార్డు అందించింది. దీన్ని గెలుచుకోవడంపై ఆమె సంతోషం వ్యక్తంచేశారు.

"ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. నాకు ఇష్టమైన ఎంతోమంది నటీమణులు ఈ అవార్డుల నామినీ బరిలో ఉన్నారు. నిజానికి ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే నాకు అవార్డు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల మధ్య దీన్ని పూర్తిచేశాను. నన్ను నమ్మిన వారికి ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్‌ల కారణంగానే నేను 'సిటడెల్ : హనీబన్నీ'ను పూర్తి చేయగలిగాను. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం ఎంతో ఓపికతో వ్యవహరించారు. ఇది అంత సులభం కాదని నాకు తెలుసు. నన్ను వారంతా ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ఈ విషయంలో వారికి కృతజ్ఞతలు" అని సమంత చెప్పారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలో ఎన్నోసార్లు స్పృహ కోల్పోయినట్లు సమంత గతంలో వివరించిన విషయం తెలిసిందే.


# రొమాంటిక్ క్యాప్షన్‌తో రంగమత్త పోస్ట్..



హాట్ యాంకర్ అనసూయ క్రేజ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ బుల్లి తెరపై యాంకర్ గా కెరీర్ ప్రారంభించి.. వెండితెరై అవకాశాలు దక్కించుకుంటోంది. ఏకంగా అగ్ర హీరోల సరసన అవకాశాలు కొట్టేసి భారీ క్రేజ్ సొంతం చేసుకుంటోంది. సుకుమార్ దర్శకత్వం వహించిన పుష్ప రెండు భాగాల్లో కీలక పాత్రలో నటించి అనసూయ తన ప్రతిభ చాటింది. సునీల్‌కు భార్య పాత్రలో నటించి ప్రేక్షకుల్ని మెప్పించింది.

గ్లోబర్ స్టార్ నటించిన రంగస్థలం సినిమాలో చరణ్‌కు అత్తగా నటించింది. ఈ మూవీతోనే అనసూయ గ్రాఫ్ ఒక్కసారిగా ఛేంజ్ అయ్యిందని చెప్పుకోవచ్చు. దీంతో హాట్ బ్యూటీగా వరుస అవకాశాలు లభించాయి. ప్రస్తుతం ప్రస్తుతం రంగమత్తకు అన్ని కీలక రోల్‌లోనే అవకాశాలు వస్తున్నాయి. ఇకపోతే ఈ అమ్మడు తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. వెకేషన్స్‌కెళ్లినా ఫొటోలు, వీడియోలు కానీ.. అభిమానులతో పంచుకుం టుంది. అప్పుడప్పుడు భర్త, పిల్లలతో సరదాగా గడుపుతోన్న పిక్స్ కూడా షేర్ చేసుకుంటుంది.

ఒక సమయంలో హాట్ హాట్ ఫోజులతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటుంది. ఒక సమయంలో సంప్రదాయ లుక్‌లో దర్శనమిచ్చి.. నెటిజన్ల చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తుంటుంది. తాజాగా అనసూయ పట్టుచీరలో దర్శనమిచ్చి అభిమానుల్ని ఆకట్టుకుంటోంది. చూడానికి ఎంతో చక్కగా.. అందంగా ఉంది. ఈ ఫొటోలు పంచుకుని ఈ నటి ఓ క్యాప్షన్ రాసుకొచ్చింది. "ఏవండోయ్.. ఏంచేస్తున్నాట్టో" అంటూ ఓ రొమాంటిక్ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం అనసూయ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.





## చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతు!..

# కీలక మ్యాచ్‌లో నెగ్గిన హైదరాబాద్

ఐపీఎల్ 18లో భాగంగా కీలక మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో సీఎస్కే 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో డేవాల్డ్ బ్రెవిస్ (42) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ కిషన్ (44: 34 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్), కమిందు మెండిస్ (32*: 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19*: 13 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు. చెపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ నెగ్గడం ఇదే తొలిసారి. ఈ విజయంతో హైదరాబాద్ తన ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా నిలుపుకుంది. హైదరాబాద్‌కు ఇది మూడో విజయం. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఎస్‌ఆర్‌హెచ్ మిగతా అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. మరోవైపు చెన్నైకిది ఏడో ఓటమి. 9 మ్యాచ్‌ల్లో ఆజట్టు ఏడింట్లో ఓడింది. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో గెలిచినా ఆ జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు నామమాత్రమే. దీంతో సీఎస్కే దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే.

**రాణించిన ఇషాన్, మెండిస్..**

155 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ తొలి ఓవర్ రెండో బంతికి తొలి వికెట్ కోల్పోయింది. ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో ఆయుశ్ మాత్రేకు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ డకౌట్‌గా వినుదిరిగాడు. అయితే ఖలీల్ వేసిన మూడో ఓవర్లో ఇషాన్ కిషన్ రెండు ఫోర్లు బాదాడు. ఆతర్వాతి ఓవర్లో ట్రావిస్‌హెడ్ రెండు బౌండరీలు కొట్టాడు. ఆరో ఓవర్లో అన్షుల్ బౌలింగ్‌లో హెడ్ (19: 16 బంతుల్లో 4 ఫోర్లు) బౌల్డ్ అయ్యాడు. సామ్ కరన్ వేసిన ఎనిమిదో ఓవర్లో క్లాసెన్, ఇషాన్ చెరో ఫోర్ బాదారు. ఆ తర్వాతి ఓవర్లో క్లాసెన్ (7) ఔటయ్యాడు. జడేజా బౌలింగ్‌లో హుడాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో అనికేత్‌తో జట్టుకట్టిన ఇషాన్ ఇన్నింగ్స్‌ను మందుకు నడిపించాడు. పదో ఓవర్లో ఇషాన్, అనికేత్ వర్మ (19 : 19 బంతుల్లో రెండు సిక్స్‌లు) ఒక ఫోర్, సిక్స్ బాదడంతో సగం ఇన్నింగ్స్‌పూర్తయ్యే సరికి హైదరాబాద్ 69/3 పరుగులతో నిలిచింది. నాలుగో వికెట్‌కు ఈ జోడీని నూర్ అహ్మద్ విడదీశాడు. 12వ ఓవర్‌లో ఇషాన్‌ను, 14వ ఓవర్లో అనికేత్‌ను నూర్ అహ్మద్ ఔట్ చేశాడు. దీంతో చెన్నై శిబిరంలో విజయంపై ఆశలు చెలరేగాయి. అయితే కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి ఆ అవకాశం ఇవ్వలేదు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.

**చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు..**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కేకు ఇన్నింగ్స్ తొలి బంతికే షాక్ తగిలింది. షమీ బౌలింగ్‌లో షేక్ రషీద్ అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే (30: 19 బంతుల్లో 6 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. ఎడాపెడా ఫోర్లు బాదాడు. నాలుగో ఓవర్లో హర్షల్ పటేల్ బౌలింగ్‌లో సామ్ కరన్ (9) అనికేత్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్వల్పతేడాతో ఆయుశ్ మాత్రేను కమిన్స్ ఔట్ చేశాడు. దీంతో 47 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి చెన్నై కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా (21)తో కలిసి బ్రెవిస్ (42: 25 బంతుల్లో ఒక ఫోర్, నాలుగు సిక్స్‌లు) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 74 పరుగుల వద్ద జడేజా ఔటైనప్పటికీ బ్రెవిస్ సిక్స్‌లతో ఇన్నింగ్స్‌కు ఊపుతెచ్చాడు. అయితే హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో కమిందు మెండిస్ అద్భుతంగా క్యాచ్ పట్టడంతో బ్రెవిస్ వెనుదిరిగాడు. దీంతో సీఎస్కే 114 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. అనంతరం హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీశారు. దీంతో 19.5 ఓవర్లలో చెన్నై ఆలౌట్ అయింది. దీపక్ హుడా (22), శివమ్ దూబె (12), ధోనీ (6) భారీ స్కోర్ చేయలేకపోయారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465